


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 1 | శుక్రవారం 17 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 1 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 17 FRIDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00

## చరిత్ర సృష్టించిన టీడీపీ...
# కోటి దాటిన సభ్యత్వాల సంఖ్య


2వ పేజీలో

అమరావతి: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాది అక్టోబర్ 26న టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాజాగా సభ్యత్వాలు తీసుకున్న వారి సంఖ్య ఒక కోటి మార్క్ ను దాటి చరిత్రను తిరగరాసింది. ఇప్పటివరకు 1,00,52,598 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. 11 నియోజకవర్గాలు లక్ష సభ్యత్వాల మార్కును దాటాయి. 105 నియోజకవర్గాలు 50 వేల సభ్యత్వాల మార్కును దాటాయి. ఈ క్రమంలో, కోటి మంది సభ్యులతో తెలుగుదేశం పార్టీ అతి పెద్ద కుటుంబంగా అవతరించింది. టెక్నాలజీ అనుసంధానంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం సులభమైంది. ప్రజలు స్వయంగా సభ్యత్వ నమోదు చేసుకునే సౌలభ్యం కల్పిస్తూ, వారు ఎక్కువగా వినియోగించే ప్లాట్ ఫామ్స్ తో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీసుకున్న నిర్ణయం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంత పెద్ద సక్సెస్ కావడానికి ప్రధాన కారణం. టెక్నాలజీ వినియో గం ద్వారా... పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో ఎవరు కష్టపడి పనిచేస్తున్నారో పార్టీ అధిష్టానానికి స్పష్టంగా తెలుస్తుంది. తద్వారా పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇచ్చేప్పుడు ప్రాధాన్యత లభిస్తుంది. పనిచేసే వారికే ప్రాధాన్యత అని లోకేశ్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నాయకులు సభ్యత్వ నమోదు కోసం తీవ్రంగా కృషి చేశారు. పార్టీ సభ్యత్వ నమోదులో తాము చేసిన కష్టానికి గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నారా లోకేశ్ ఎక్కువ సభ్యత్వాలు చేసిన కార్యకర్తలతో మాట్లాడి అభినందించడం, ప్రోత్సహించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**సభ్యత్వాల నమోదులో టాప్ టెన్ నియోజకవర్గాలు ఇవే...:** సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడి మరీ రికార్డులు సృష్టించారు. 11 నియోజకవర్గాలు లక్ష సభ్యత్వాల మార్కు దాటాయి. టాప్ టెన్ లో నెల్లూరు సిటీ 1,49,270, ఆత్మకూరు 1,48,802, పాలకొల్లు 1,48,559, రాజంపేట 1,45,766, కుప్పం 1,38,446, ఉండి 1,21,527, గురజాల 1,11,458, వినుకొండ 1,06,867, మంగళగిరి 1,06,145, కళ్యాణదుర్గం 1,01,221, కొవ్వూరు 1,00,473 సభ్యత్వాలతో ఉన్నాయి.

# విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం శుభవార్త... భారీ ప్యాకేజీకి ఆమోదం




విశాఖపట్నం: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తారంటూ జరుగుతున్న ప్రచారానికి కేంద్రం చెక్ పెట్టింది. నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నష్టాల్లో ఉన్న ఉక్కు పరిశ్రమను మళ్లీ నిలబెట్టేందుకు రూ.11,500 కోట్లతో భారీ ఉద్దీపన ప్యాకేజీకి ఆమోదం తెలిపిందిఇవాళ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్కు పరిశ్రమకు సంబంధించి ఆపరేషనల్ పేమెంట్స్ కోసం ఈ ప్యాకేజీని వినియోగించనున్నారు. తాజా ఉద్దీపన ప్యాకేజీపై రేపు అధికారిక ప్రకటన వెలువడనుంది.కేంద్రం పెద్దలను కలిసిన ప్రతిసారి ఏపీ సీఎం చంద్రబాబు విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తావన తెస్తూ, ప్లాంట్ ను గట్టెక్కించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల ప్రధాని మోదీ విశాఖ రాగా, ఆ సభలో విశాఖ ప్లాంట్ పై ప్రకటన చేస్తారని అందరూ భావించారు. అయితే, మోదీ సహా చంద్రబాబు, పవన్, లోకేశ్ ఎవరూ ఉక్కు పరిశ్రమపై మాట్లాడకపోవడంతో... ప్రైవేటీకరణ ఖాయమేనన్న వాదనలు వినిపించాయి. కానీ, చంద్రబాబు ప్రయత్నాలు ఫలించి కేంద్రం సానుకూల నిర్ణయంతో ఏపీ ప్రజలకు శుభవార్తను వినిపించింది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త



న్యూఢిల్లీ :ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జరిగిన కేబినెట్ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగను న్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి వస్తాయి. త్వరలో కొత్త కమిషన్ కు ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమిం చనున్నారు .మరోవైపు, శ్రీహరికోటలోని షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మిం చనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్ట నున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది.

# యంగ్ క్రికెటర్ నితీశ కుమార్ రెడ్డికి రూ.25 లక్షల చెక్ అందించిన సీఎం చంద్రబాబు



అమరావతి:ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో తన ఆల్ రౌండ్ నైపుణ్యంతో అదరగొట్టిన ఆంధ్రా క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి నేడు సీఎం చంద్రబాబును కలిశాడు. తండ్రి ముత్యాలరెడ్డితో కలిసి నితీశ్ నేడు ఉండవల్లి వచ్చాడు. చంద్రబాబు చేతుల మీదుగా రూ.25 లక్షల చెక్ అందుకున్నాడు.ఆస్ట్రేలియా టూర్లో నితీశ్ కుమార్ రెడ్డి వీరోచితంగా ఆడి సెంచరీ నమోదు చేయడం తెలిసిందే. దాంతో ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) అతడికి రూ.25 లక్షల నజరానా ప్రకటిం చింది. ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నేడు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆ నజరానా చెక్ ను నితీశ్ కుమార్ రెడ్డికి అందించారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. "విశేష ప్రతిభావంతుడైన యువ క్రికెటర్ మన నితీశ్ కుమార్ రెడ్డిని నేడు కలిశాను. తెలుగు సమాజం నుంచి వెలుగులు విరజిమ్ముతున్న నికార్సయిన ధ్రువతార నితీశ్. తన ఆట ద్వారా ప్రపంచ వేదికపై భారత్ కు గర్వకారణంలా నిలిచాడు. నితీశ్ కెరీర్ ను తీర్చిదిద్దడంలో మద్దతుగా నిలుస్తున్న అతడి తల్లిదండ్రులను అభినందించాను. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని సెంచరీలు సాధించాలని, మరింత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. అంతేకాదు, నితీశ్ తనను కలిసిన ఫొటోలు కూడా పంచుకున్నారు.

# వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాల నిర్మూలన పట్ల అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 16 : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గురువారం ప్రారంభించారు. ఈ సంధ్బంగా, కలెక్టరు కార్యాలయంలో రహదారి భద్రత కి సంబం ధించిన ప్రచార బ్యానర్స్ మరియు పోస్టర్స్ ను ఆయన విడుదల చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహింపబడతాయని ఆయన వెల్లడించారు. అనుకోకుండా సంభవించే రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదాల సంఖ్య ను జీరో కు తీసుకొచ్చేం దుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఆయన కోరారు. రహ దారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి లో రహదారి భద్రత పై అవగాహన పెంచేం దుకు గాను రహదారి భద్రతలో అనుబంధ శాఖలు అయి న రవాణా, పోలీస్, రహదారి ఇంజనీరింగ్ మరియు వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వంతో కలసి పని చేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరందామ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. విజయమ్మ, డి సి హెచ్ ఎస్ శేషు కుమార్, బాపట్ల డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ , రోడ్ సేఫ్టీ ఎన్జీఓ రాజా సాల్మన్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి మంత్రి లోకేశ్ అభినందనలు



అమరావతి:ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ సిరీస్ లో అసమాన ప్రతిభను కనబరిచిన ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు వాడి సత్తా చాటిన నితీశ్ ను మంత్రి లోకేశ్ అభినందించారు. రాష్ట్రంలో యువ ఔత్సాహిక క్రీడాకారులకు నితీశ్ స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. నితీశ్ ను మంగళగిరి చేనేత శాలువా, జ్ఞాపికతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీ చాలా బాగుందని అన్నారు. అయితే అందులో క్రికెట్ ను కూడా చేర్చి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ వెంట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీశ్ తదితరులు ఉన్నారు. నితీశ్ ఇవాళ ఉండవల్లిలో ఏపీ సీఎం చంద్రబాబును కలవడం తెలిసిందే. చంద్రబాబు చేతుల మీదుగా నితీశ్ రూ.25 లక్షల చెక్ అందుకున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియా టూర్ లో నితీశ్ సెంచరీ సాధించడంతో ఆంధ్రా క్రికెట్ సంఘం రూ.25 లక్షల నజరానా ప్రకటించింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# 13వ నేషనల్ స్కూల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ -2025



పెద్దాపురం, జనవరి 16 : పెద్దాపురం ప్రకాష్ సీనార్జి పాఠశాలలో ఈ నెల 17 జనవరి నుండి 21 వరకు జరుగనున్న 13వ నేషనల్ స్కూల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ -2025 సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవెన్యూ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, పోలీస్ అధికారులతో కలిసి ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్. ప్రకాష్ సీనార్జి పాఠశాలలో ఇండోర్ స్టేడియం, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులకు కల్పించనున్న భోజనం, వసతి, మరుగుదొడ్లు, ప్రాక్టీస్ గదులు తదితరాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి ఐదు రోజులు పాటు పెద్దాపురం శ్రీ ప్రకాష్ స్కూల్లో జాతీయ పాఠశాల చెస్ ఛాంపియన్ షిప్ -2025 జరగనున్నదన్నారు. ఈ చెస్ ఛాంపియన్ లో దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలకు చెందిన 1,239 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనున్నారని ఆయన తెలిపారు. చెస్ ఆర్బిటర్స్, వాలంటీర్స్ 200 మంది, క్రీడాకారుల యొక్క తల్లిదండ్రులు, సహాయకులు సుమారుగా 800 మంది ఉంటారన్నారు. జాతీయ పాఠశాల చెస్ ఛాంపియన్ షిప్ -2025 లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఆర్డీవో కె.శ్రీరమణి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్, చెస్ ఛాంపియన్ షిప్ చైర్మన్, శ్రీ ప్రకాష్ సీనార్జీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్, చెన్నై చీఫ్ ఆర్బిటర్ పాల్ ఆరోగ్యరాజ్, పెద్దాపురం చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవివి శర్మ, కార్యదర్శి సురేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్‌కు ప్రమోషన్ - బాలయ్యకు కీలక బాధ్యతలు..

**లోకేష్ ప్రతిపాదన** : డిప్యూటీ సీఎం హోదాలో ఇతర మంత్రులతో సమానంగానే అధికారాలు ఉంటాయి. కానీ, పవన్ మాత్రం ప్రభుత్వంలో భాగస్వామ్య పక్ష నేతగా తన మార్క్ నిరూపించుకునే ప్రయత్నం ప్రతీ సందర్భంలో చేస్తున్నారు. దీనిని గమనిస్తున్న టీడీపీ సీనియర్లు.. లోకేష్ ను ప్రమోట్ చేసేలా చంద్రబాబు నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. ముందుగా పార్టీలో లోకేష్ కు కీలక పదవి ఇవ్వాలనే డిమాండ్ పైన అంతర్గతంగా చర్చ సాగుతోంది. ఇందు కోసం లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి పైనా అంచనాలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలలే కావటంతో.. చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో...మరి కొంత కాలం తరువాత లోకేష్ విషయంలో చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నారు.

**లోకేష్ కు పదోన్నతి - బాలయ్యకు** : ఇప్పుడు లోకేష్ చేసిన ప్రతిపాదన పార్టీలో చర్చనీయాంశంగా మారింది. లోకేష్ ప్రస్తుతం టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. తాజాగా కార్యకర్తల సమావేశంలో పార్టీలో ఎవరైనా ఒకే పదవిలో రెండు సార్లు కొనసాగిన తరువాత ఉన్నత పదవిలోకి అయినా వెళ్లాలి.. లేదా, ఓ విడత ఖాళీగా అయినా ఉండాలి అని ప్రతిపాదించారు. పార్టీ నిర్ణయం తీసుకుంటే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు..తాను పదవి తీసుకోకుండా ఉండాలి.. అందరి ఆమోదంతోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దీని వలన క్షేత్ర స్థాయిలో వారు పొలిట్ బ్యూరోలోకి వస్తారని చెప్పుకొచ్చారు. దీని ద్వారా .. లోకేష్ ప్రధాన కార్యదర్శి పదవి వీడేందుకు సిద్దమైనట్లు చెబుతున్నా.. పార్టీ పొలిట్ బ్యూరో అంగీకరించే అవకాశం తక్కువ. అదే సమయంలో లోకేష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదోన్నతి పైన నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. దీంతో పాటుగా నందమూరి బాలకృష్ణకు పార్టీ పదవిలో ప్రమోషన్ ఉంటుందని సమాచారం.

# కోటి దాటిన సభ్యత్వాల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

**లైఫ్ టైమ్ మెంబర్షిప్** :శాశ్వత సభ్యత్వాలకు కూడా పెద్ద ఎత్తున స్పందన లభించింది. మంగళగిరి - 145, ఆత్మకూరు - 137, వినుకొండ - 79, గంగాధర నెల్లూరు - 62, తణుకు - 60 నియోజకవర్గాలు టాప్ ఫైవ్ లో నిలిచాయి.

**కార్యకర్తల సంక్షేమం** : కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి... నారా లోకేశ్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నడిపిస్తున్నారు. కార్యకర్తలు.. వారి కుటుంబసభ్యుల విద్య, వైద్యం, వివాహం, ఆర్థిక అవసరాలలో ఆదుకుంటూ కొండంత అండగా నిలుస్తున్నారు. ప్రమాదంలో కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబానికి ప్రమాదబీమా అందించి ధీమా కల్పిస్తున్నారు. టీడీపీ కార్యకర్తల బాగోగులు చూసుకునే బాధ్యత లోకేశ్ కు అప్పగిస్తున్నామని 2014 మహానాడులో చంద్రబాబు ప్రకటించారు. నాటి నుంచి నేటివరకూ 2500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం చేశారు. వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5164 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు చొప్పున రూ. 103 కోట్ల 28 లక్షల రూపాయలు అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించారు. సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. సుమారు 5000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచి రూ. 19 కోట్లు ఆర్థిక సహాయం చేశారు. రూ.100తో సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం చూసేందుకు లోకేశ్ ఆధ్వర్యంలో టీడీపీ వెల్ఫేర్ వింగ్ అవిశ్రాంతంగా పని చేస్తోంది. ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలుగా రూ. 2 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించారు. చదువు పూర్తయిన వారికి ఉపాధి, ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నారు. రూ.100తో తీసుకున్న సభ్యత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా ప్రయోజనాన్ని రూ. 5 లక్షలకు పెంచారు. నారా లోకేశ్ సమక్షంలో కోటి మందికి ప్రమాద బీమా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ మధ్య ఒప్పందం చేసుకున్నారు.

# మన గ్యాస్ మనకే దక్కాలని ఫిబ్రవరి 1న సదస్సు

కాకినాడ, జనవరి16: కాకినాడ సముద్ర తీరంలో ఏర్పడిన చమురు గ్యాస్ నిక్షేపలు మన గ్యాస్ మన రాష్టానకే దక్కాలని అప్పుల్లో వున్నా రాష్టం అభివృద్ధి సాధించండానికి గ్యాస్ వాటా కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఏకమై సాధించాలని దీని కోసం ఫిబ్రవరి 1న కాకినాడలో సదస్సు ఏర్పాటు చేస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. గురువారం స్థానిక పిఆర్ భవన్లో పాత్రికేయుల సమావేశము సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కాకినాడకు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భంనుండి 2024 జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమ యిందని, క్రిష్ణా గోదావరి బేసిన్లో గ్యాస్తోపాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుందని అన్నారు. ఆంధ్ర తీరంలోవున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్ధిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతు న్నాయని మధు అన్నారు. మన తీర ప్రాంతంలో చమురు ఉత్పత్తి ఆంధ్ర ప్రజల ఆర్థికాభివృద్ధికి చాలా కీలకమైనదన్న విషయం అందరకు తెలిసిందేనన్నారు.ప్రపంచంలో ఏప్రాంతంలో నైనా




స్దానికంగా లభ్యమయ్యే సహజవనరులను ఉపయోగించుకునే హక్కు ఆప్రాంతానికే వుంటుందనేది సహజ న్యాయ సూత్రమన్నారు. సహజవనరులు ఏ రాష్టంలో వుంటే ఆ రాష్టానికి ఉత్పత్తిలో 50 శాతం కేటాయించాలని12వ ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పిందని మధు అన్నారు. మన అవసరాలు తీర్చకుండానే 1500 కి.మీ. దూరానవున్న గుజరాత్, మహారాష్టకు మన తీరం నుండి గ్యాస్ను అక్రమంగా తరలిస్తూ ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఆంధ్ర ప్రాంతానికి న్యాయమైన గ్యాస్ కేటాయింపుల కోసం , న్యాయమైన ధర కోసం, న్యాయమైన 50 శాతం లాభం వాటా కోసం వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మీడియా తీవ్రంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవ తీర్మానాలు చేశాయని అయినా గ్యాస్ కేటాయింపులు, ఆదాయంలో సగం పొందలేకపో యామన్నారు. ఫిబ్రవరి 1న సదస్సును ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మధు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సీపీఐ జిల్లా నాయకులు శాఖ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గొల్లాలమ్మ సంబరం.... జనసంద్రం...



అనపర్తి రాయల్ జర్నలిజం చిన్నారుల పాలిట క్షేమదాయినిగా, రైతుల పాలిట వరదాయినిగా భక్తులకు కల్పవల్లిగా కొలువైన గొల్లాలమ్మ అమ్మవారి సంబరం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం అమ్మవారి సంబరాన్ని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, తనయుడు మనోజ్ రెడ్డిలు అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. మూడు నెలల క్రితం గ్రామప్రవేశం చేసిన అమ్మవారు శివాలయం సమీపాన తాత్కాలిక ఆవాసంలో కొలువై చల్లఘటం రూపంలో పూజలందుకుంది. గ్రామస్తులు ప్రతి రెండేళ్లకోసారి ఇలా అమ్మవారిని పల్లెకు తీసుకురావడం ఆనవాయితీ. సంక్రాంతి రోజున అమ్మవారికి జాగారం, కనుమ రోజున నైవేద్యాలు, ముక్కనుమ రోజున సంబరం నిర్వహించి తిరిగి సాగనంపుతారు. గురువారం మధ్యాహ్నం అమ్మవారికి గ్రామోత్సవం జరగటం ఆనవాయితీగా వస్తుంది. దూరప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులను సబ్బెళ్ళ శ్రీనివాసరెడ్డి (బొచ్చు శీను) బాపనమ్మ అమ్మవారి సన్నిధిలో పూలమాల శాలువాలతో సత్కరించారు. ఆసాదులు గరగను ఎమ్మెల్యే తలపై ఉంచి ఆశీర్వదించారు. చిన్నారులను ఆశీర్వాదం కోసం అమ్మవారి పాదాల చెంత ఉంచారు.అమ్మవారు చంటిపిల్లలపై నుంచి దాటితే చిన్నారులకు శుభం జరుగుతుందనిభక్తుల నమ్మకం. సల్లఘటం రూపంలో ఉన్న అమ్మవారి దర్శనానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.





పసుపు నీళ్లతో అమ్మవారి కాళ్లు కడిగి వడపప్పు, చలిమిడి నైవేద్యాలు పెట్టారు. చంటి బిడ్డల తల్లులు పెద్దసంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చారు. గ్రామోత్సవంలోతీన్ మార్, కోలాటం, కనుమరుగవుతున్న గారడి, కొడిగడుతున్న కళారూపాలు ఎంతగానో అలరించాయి.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సులు సమన్వయంతో పనిచేయాలి

**ఆసుపత్రిలో సిసి రోడ్లు, డ్రైయినేజీని ఫిబ్రవరి 28వ తేదీ లోగా పూర్తిచెయ్యాలి..**
**ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాధమిక సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్సలు పొందే విధంగా చర్యలు**
**ఏలూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికతనిఖీ..**
**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్..**

ఏలూరు,రాయల్ జర్నలిజం జనవరి, 16: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో పనిచేసి పేదలకు వైద్యసేవలు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని నిర్వహించే డిఆర్సి సమావేశానికి హాజరయ్యే ముందు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీలో భాగంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను కలిసి ఆరా తీశారు. ఎముకల విభాగంలో ఎముకలకు సంబంధించిన చికిత్స నిమిత్తం వచ్చిన వ్యక్తితో మంత్రి మాట్లాడుతూ ఉదయం ఆసుపత్రికి ఎన్నిగంటలకు వచ్చారని మంత్రి అడుగగా 9 గంటలకు వచ్చానాని మంత్రికి తెలిపారు. తొమ్మిది గంటలకు వచ్చిన రోగులను ఇంతవరకు చూడకపోవడంపై మంత్రి డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి రోగులకు సేవలు అందించాలని తెలిపారు. అదే విధంగా ఓపి కి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకొని రోజువారీ ఓపిలు ఎంత వచ్చేది, వాటికి సంబంధించిన కంప్యూటర్ లో నమోదు చేసిన నివేదికను మంత్రి పరిశీలించారు. బ్లడ్ బ్యాంక్ ను పరిశీలించి బోర్డులో వివరించిన వివరాలు తప్పుగా ఉండడం గమనించి సంబంధిత సెంటర్ ఇన్ ఛార్జిని మంత్రి నిలదీశారు. డ్రైయినేజీ, సిసి రోడ్లు, పంపు



లీకేజి లకు సంబంధించి ఫిబ్రవరి 28వ తేదీ లోగా డ్రైయిన్ లు, సిసి రోడ్లు, పూర్తిచెయ్యాలని వైద్య విధాన పరిషత్ ఇఇ ని మంత్రి ఆదేశించారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.కంటి విభాగాన్ని, ఐసియు, అభా రిజిస్టర్ ని మంత్రి తనిఖీ చేశారు. ఐసిలో వైద్య సేవలు పొందుతున్న రోగులను పరామర్శించి వారియొక్క ఆరోగ్య స్థితిగతులను, వైద్య సేవలను గురించి ఐసియు లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల వివరాలను అఢిగి తెలుసుకున్నారు. శ్యామ్ అనే వ్యక్తి మంత్రిని కలిసి తన భార్యా అంగవైకల్యంతో మంచానపడి జీవిస్తుందని 6 వేల రూపాయలు దివ్యాంగుల పెన్షన్ పొందుతున్నామని ,దీని స్థానంలో 15 వేలు రూపాయలు పించను మంజూరు చేయించమని మంత్రిని కోరగా మంత్రి ఆమెకు సంబంధించిన అర్జీని తీసుకొని విచారణ చేయిస్థామని తెలిపారు. ఆసుపత్రి తనిఖీ అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు జనరల్ ఆసుపత్రికి వైద్య సేవలు అందించడంలో మంచి పేరువుందని, జిల్లాలు విడుపోయినతర్వాత ఏలూరు జిల్లాలో జనరల్ ఆసుపత్రి ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 600 పడకలు గల ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సిగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో రోగులకు వైద్య సేలవలు అందించలో సమాయత్తం చేయడానికి కృషిచేస్తాని తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సింగ్ డిపార్ట్ పెంట్ వారీగా ఖాళీలు ఉన్నాయని, పేషెంట్ తరపున వీల్ చైర్స్ , పరికరాలు, యంత్రాలు, తర్వాత డిఆర్ సిలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆధ్వర్యంలో శాసన సభ్యులతో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకోవడానికి కృషిచేస్తామని చెప్పారు. గుండెకు సంబంధించిన వైద్యులు ఈ ఆసుపత్రికి అవసరమని పార్లమెంట్ సభ్యులు, దాతల సహాయాన్ని కోరతామని, అలాగే రాబోయే రోజుల్లో అన్ని ప్రాధమిక వైద్య సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్స ఉండేలాగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.తనిఖీలో మంత్రి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యం.ఏస్.రాజు, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళి ,ఆసుపత్రి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఏటి పండుగలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

## ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి

## పెద్ద పండగల అనంతరం గొబ్బెమ్మల నిమజ్జనోత్సవం ఆనవాయితిగా వస్తున్న ఆచారమన్న నారాయణ

## కుటుంబ సభ్యుల మధ్య బంధాలు బలపడేందుకే ఇటువంటి కార్యక్రమాలు







**నెల్లూరు,**రాయల్ జర్నలిజంఅన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య బంధాలు బలపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ. గురువారం ఉదయం పెన్నా నది ఒడ్డున జరిగే గొబ్బెమ్మల నిమజ్జనోత్సవం (ఏటి పండుగకు) సంబంధించిన ఏర్పాట్లు ఆయన దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఏటి పండుగ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు.కుటుంబ బంధాలు బలపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు.నేటి సాయంత్రం జరిగే గొబ్బెమ్మ నిమజ్జోత్సవం పండుగలో నెల్లూరు నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి లక్షలాదిగా భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పెన్నా నదిలో అవసరాన్ని బట్టి నీటిని విడుదల చేయాలని ఆదేశించామన్నారు.నీటిలో చెత్తాచెదారాలు తొలగించి శు భ్రపరచాలని, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, ఇక్కడ భక్తులు కూర్చుని తినుబండారాలు, భోజనాలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించామన్నారు.ఈ ప్రాంతంలోనే జిల్లాలోని తొమ్మిది దేవాలయాల దేవత మూర్తులను ఏర్పాటు చేస్తారని, ఏటి పండుగకు వచ్చే భక్తులు ఆయా దేవతమూర్తులను దర్శించుకునేందుకు తగిన విధంగా బారికేడ్లను నిర్మించాలని సూచించారు. అలాగే, పెన్నా బ్యారేజ్ పక్కన వాహనాల పార్కింగ్ కి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించామన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇరిగేషన్ మున్సిపల్ పోలీస్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చక్కగా చేశారని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.నిన్న నవాబుపేటలో కనుమ పండుగ సందర్భంగా జరిగిన పొట్లేటర్వేట తెప్పోత్సవానికి లక్షలాదిమంది భక్తులు విచ్చేసారని, గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో బురద మయంగా ఉన్న కాలువకు అప్పటి మేయర్ అబ్దుల్ అజీజ్ సహకారంతో ఘాట్లను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నాయకులు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# సందడే సందడి..!



**ఏలూరు,**రాయల్ జర్నలిజం:జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జడ్పీ ఛైర్మన్ ఘంట పద్మశ్రీ, ఎమ్మెల్యేలు బడేటి రాధ కృష్ణయ్య, కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, సొంగ రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ, జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి , జిల్లా ఎస్పీ కె. పి.ఎస్.కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు, అమలవుతున్న సంక్షేమ పథకాలు, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, దీపం, ధాన్యం కొనుగోలు, ఇండస్ట్రియల్ పార్కులకు భూమి లభ్యత, శాంతి, భద్రతలు, పరిపాలనా పరమైన అంశాలపై సమీక్షలో ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు.

# బొలెరో వాహనం సీజ్



**బుట్టాయగూడెం,**రాయల్ జర్నలిజం బొలెరో వాహనాన్ని ఫారెస్ట్ అధికారులు సీజ్ చేశారు.కన్నాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారి శివరామ కృష్ణకు కు వచ్చిన సమాచారం మేరకు బుధవారం రాత్రి ఫారెస్ట్ సిబ్బంది బొలెరో ను పట్టుకున్నారు. రాత్రి సుమారు 7 గంటల సమయంలో రెడ్డి నాగంపాలెం గ్రామ సమీపంలో మూలకాలకర్ర (వెదురు ) ను అన్యాక్రాంతంగా తీసుకువెళ్ళుతున్న AP39TA0754 బొలెరో వాహనాన్ని సీజ్ చేశారు. నైట్ డ్యూటీ లో భాగంగా కన్నాపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.దినేష్ ఈ బొలెరో ను పట్టుకున్నారు. దినేష్ తో పాటుగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎస్ కె పీర్మూహుదిన్ (కొవ్వాడ బీట్) కలసి బొలెరో ను పట్టుకోవడం అయింది.

# జీడి పప్పు ప్రాసెసింగ్‌కు సిద్ధం చేయాలి



**పార్వతీపురం**రాయల్ జర్నలిజంజిల్లాలో జీడి పప్పు ప్రాసెసింగ్ కు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్వతీపురం, వీరఘట్టంలలో గిడ్డంగులు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవచ్చని సూచించారు. సాలూరు, గుమ్మలక్ష్మీ పురం, కురుపాంలలో ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అందుకు అవసరమగు యంత్ర పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ప్రాసెసింగ్ చేయుటకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. గోనె సంచులు కూడా ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ కేంద్రాల వద్ద అవసరమగు పరికరాలు, సిబ్బంది, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రాసెసింగ్ కేంద్రాలకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సీతంపేట ప్రాంతంలో ఇప్పటికే ప్రాసెసింగ్ జరుగుతుందని, వాటిని ఆధారంగా లైసెన్సు తదితర అంశాలను కూడా పరిశీలించాలని ఆయన చెప్పారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు మాట్లాడుతూ గుమ్మలక్ష్మీ పురం, సాలూరు, మక్కువలలో రెండు చొప్పున ప్రాథమిక ప్రాసెసింగ్ సెంటర్లు ప్రస్తుతానికి ఉన్నాయని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోండి.. ప్రమాదాలు నివారించండి



**పార్వతీపురం,**(రాయల్ జర్నలిజం): వాహనదార్లు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని .. ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా గోడపత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. జాతీయ రహదారుల సంస్థ (నేషనల్ హైవే అథారిటీ), రహదారుల మంత్రిత్వ శాఖ - రహదారులపై సురక్షిత ప్రయాణం (సడక్ సురక్ష అభియాన్) ప్రచారం - 2025లో భాగంగా ఫిబ్రవరి 15వ తేది వరకు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కార్యక్రమాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రోడ్డు భద్రతా ప్రచార సామగ్రి, కరపత్రాలు, బ్రోచర్లుతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు భద్రత అవగాహన కోసం వాలంటీర్లను గుర్తించి శిక్షణ ఇవ్వడం, వాహన డ్రైవర్లకు ఆరోగ్య తనిఖీ, కంటి పరీక్షలు నిర్వహించడం, రోడ్డు భద్రత అమలు, రోడ్డు భద్రత అవగాహన కార్యకలాపాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎన్ హెచ్, ఎస్ హెచ్ లలో బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దడానికి వ్యూహాన్ని సిద్ధం చేయడం, శిక్షణ పొందిన వాలంటీర్లు కళాశాల విద్యార్థులతో వాకథాన్ నిర్వహించడం, వివిధ కార్యక్రమాలు ద్వారా రోడ్డు ప్రమాదాలకు గల వివిధ కారణాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా రవాణా అధికారి టి.దుర్గాప్రసాద్ రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శశి కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.సీతారాం, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ లు జి.సత్యనారాయణ, ఎన్.రమేష్ కుమార్, బి.కాశిరాం నాయక్, మెడికల్ ఆఫీసర్ పి.నారాయణరావు, హోంగార్డులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలను పాటించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## భద్రతా మాసోత్సవాలు ప్రారంభం




**విజయనగరం**రాయల్ జర్నలిజం రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతీ ఒక్కరూ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. అజాగ్రత్తగా వాహనాన్ని నడపడం వల్లే 90 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని , నిబంధనలను పాటించడం ద్వారా వీటిని నివారించవచ్చునని సూచించారు. వాహనాలను నడిపేటప్పుడు నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనైనా, భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను కలెక్టర్ తమ ఛాంబర్‌లో గురువారం ప్రారంభించారు. దీనికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. నేటినుంచి ఫిబ్రవరి 15 వరకు జరిగే మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతా నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన డ్రైవర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మణికుమార్, ఆర్‌టిఓ విమల, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకి అంతరాయం

మండపేట( రాయల్ జర్నలిజం) మండపేట లో శు క్రవారం ఉదయం 09 -00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. మండపేట టౌన్ లో ఉన్న విద్యుత్ లైన్ ల మరమత్తులు చెట్టు కొమ్మలు తొలగింపు పనులు చేపట్టనున్నారు. నిమిత్తం కేపి రోడ్డు, పాటిమీద, రావి చేట్టువద్ద, మెయిన్ రోడ్డు, కలవపువ్వు సెంటర్, ఏడిద రోడ్డు, మెయిన్ రోడ్డు, సైదుల పేట, గాంధీనగర%శీ%, చిన్న మసీదు వద్ద, పార్ద సారధి నగర్, టౌన్ హాల్ రోడ్డు, మున్సిపాలిటీ ఆఫీస్ రోడ్డు, వాణిమహల్ రోడ్డు, కరాచీ సెంటర్, ఎస్ బి ఐ బ్యాంక్ రోడ్డు, తర్వాణి పేట, బురుగుంట చెరువు, పోలీస్ స్టేషన్ రోడ్డు, బంగారపు షాప్ రోడ్డు, ఆలమూరు రోడ్డు వివిధ ప్రాంతాలలో సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రత్నాల రావు ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి హెచ్ శ్రీధర్ లు తెలిపారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేబాధ్యత అధికారులపై ఉంది

## మంజూరైన పనులు గ్రౌండింగ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: జిల్లాలో గుంతల మరమ్మత్తు పనులు జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలి

## అందరూ కలిసికట్టుగా పనిచేసి జిల్లాను రాష్ట్రంలో మొదటి మూడు స్థానాలలో నిలిచేలా అధికారులు పనిచేయాలి: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్



ఏలూరు, ,జనవరి, 16: ఏలూరు జిల్లాను అభివృద్ధి లో రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిపేందుకు అధికారులందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచారపౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి, వినియోగంలోకి తీసురావాలన్నారు. జిల్లాలో గుంతలు మరమ్మత్తు పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలనీ, రోడ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మార్చి నెలాఖరులోగా నిధులు ఖర్చుచేయవలసి ఉన్న దృష్ట్యా అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలు రూపొందించిన దగ్గర నుండి, టెండర్లు, పనులు పూర్తి అయ్యేవరకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు,. పోలవరం ప్రాజెక్ట్ కు భూములకు అందించిన నిర్వాసితులకు సంబందించిన సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలన్నారు. జిల్లాను వ్యవసాయరంగంతోపాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి బాటలో నిలిపేవిధంగా నియోజకవర్గ స్థాయిలో పారిశ్రామిక పార్క్ లు ఏర్పాటుచేసి ఔత్సాహిక పరిశ్రమవేత్తలతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రతీ మండలంలోనూ అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించేందుకు ల్యాండ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. కొల్లేరు ప్రాంతంలోని పేదప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా త్రాగునీరు, రోడ్లు, వంటి మౌలిక సదుపాయాలు వంటి సమస్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలన్నారు. దీపం పథకంలో అర్హులైన ప్రతీ మహిళకు లబ్ది కలిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పధకం భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కాలువలు, డ్రైన్లు పూడికతీత పనులను కాలువలు కట్టేసి సమయానికి ప్రారంభించి, ఏప్రిల్, మే నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సి ఆర్ ఎఫ్ నిధులతో చేపట్టే వట్టిగుడిపాడు- వీరవల్లి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలకు జిల్లాలోని శాసనసభ్యులను కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రజలు ఎన్నో సమస్యలను తెలియజేస్తుంటారని, వాటి పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఎంతో అనువైన పరిస్థితులు ఉన్నాయని, వీటిని ఏర్పాటుచేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అవసరమైన వైద్య పరికరాలను కార్పొరేట్ సామజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలతో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది ఖాళీల భర్తీ పై చర్యలు తీసుకోవాలన్నారు. పెదవేగి మండలంలో రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఆధీనంలోని 350 ఎకరాలలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు,. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం అందించిన రైతులకు రికార్డు సమయంలో 24 గంటలలోనే సొమ్మును రైతుల ఖాతాలకు జమ చేసారని, రైతులకు నిజమైన సంక్రాంతి కూటమి ప్రభుత్వంలోనే వచ్చిందని ధన్యవాదాలు తెలిపారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ గతంలో కొల్లేరు ఆపరేషన్ సమయంలో జిరాయితీ భూములలో 14 వేల ఎకరాలలో చెరువులను ధ్వంసం చేసారని వారికి పరిహారం అందించలేదన్నారు. కొల్లేరు ప్రాంతంలో రోడ్ల మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని కోరారు. పేదలంక డ్రైన్ పై 2013 లో 3. 30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జి కి అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేయని కారణంగా నిరుపయోగంగా ఉందని, అప్రోచ్ రోడ్డు నిర్మించాలని కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతీ చిన్న చికిత్సకు గుంటూరుకు రిఫర్ చేస్తున్నారన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ శనివారపుపేట కాజ్ వే పై బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండడంలేదన్నారు. ఏలూరు మెడికల్ కాలేజీలో హాస్టల్ నిర్మాణానికి 1. 5 ఎకరాల స్థలం మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పనులు చేపట్టాలన్నారు.



దెందులూరు శాసనసభ్యుబీలు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కృష్ణా కెనాల్ లో వ్యర్థాలతో కూడిన కలుషిత నీటిని ఏలూరు, దెందులూరు నియోజకవర్గాలకు త్రాగునీరుగా సరఫరా చేస్తున్నారని, దీనిని నివారించేందుకు దెందులూరు నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధీనంలోని నిరుపయోగంగా ఉన్న 350 ఎకరాల భూమి భూమిలో కృష్ణ కెనాల్ నీటిని కాలుష్యరహితంగా చేసే ప్రక్రియ చేపట్టాలని కోరారు. గోపన్నపాలెంలో ఉద్యానవనాలు శాఖకు చెందిన 40 ఎకరాలు నిరుపయోగంగా ఉందని, ఆ స్థలంలో పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించాలని కోరారు. ఏలూరు రూరల్ మండలం కోమటిలంక కు రోడ్డు సౌకర్యం లేదని, 6 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణ పనులు మంజూరైనా చేపట్టలేదన్నారు. వర్షాకాలంలో రైతుల ధాన్యం తడిచిపోకుండా టార్పాలిన్లను 50 శాతంతో మంజూరు చేయాలనీ కోరారు. కొల్లేరు ఆపరేషన్ లో 14 వేల ఎకరాలలో చెరువులు కోల్పోయిన జీరాయితీ భూమిదారులకు పరిహారం అందించాలని కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో జిల్లా ఎమ్మెల్యే లు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించాలని కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, గర్భిణీలకు అవసరమైన %ుట్రాూ% స్కాన్ యంత్రాన్ని కొనుగోలు చేయాలనీ కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి రోజు వేలాదిమంది పేద రోగులు వస్తుంటారని, వారికోసం అన్నా కాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోకి దెందులూరు నియోజక వర్గంలోని కొంత ప్రాంతం కలిసిన దృష్ట్యా నగరపాలక సంస్థ సమావేశాలలో దెందులూరు ఎమ్మెల్యే ని కూడా ఆహ్వానించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతం వరదల కారణంగా ముంపు ప్రమాదబారిన పడకుండా ఉప్పుటేరు వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. కొల్లేరు డ్రైనలలో తూడు, కిక్కిస, గుర్రపుడెక్క తొలగింపు పనులను ఏప్రిల్, మే నెలలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొల్లేరు పర్యావరణ పరిరక్షణకు ఎటువంటి ఆటంకం కలగకుండా కొల్లేరు ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం తీసుకోవాలని, కొల్లేరు ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొల్లేరు అభయారణ్యం పరిధిలో నివసించే ప్రజలకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైన్లు వంటి ప్రాధమిక మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ కొల్లేరు 5వ కాంటూర్ పరిధిలో ప్రభుత్వ, జిరాయితీ భూములకు సరిహద్దులు నిర్ణయించాలన్నారు. కొల్లేరులో డ్రైన్లలో తూడు తొలగింపు పనులను వెంటనే చేపట్టాలన్నారు. నారాయణపురం, గణపవరం బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా ప్రభుత్వం మార్పు చేసిందని, కానీ కొన్ని ప్రదేశాలలో ఇంకా వాటి పేర్లను మార్చలేదన్నారు. చింతలపూడి పి హెచ్ సి లో అదనపు గదుల నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారని, కానీ జిల్లా అధికారులు ఇంకా అనుమతులు మంజూరు చేయలేదని తెలియజేయగా, 24 గంటలలోగా అనుమతులను జారీ చేయాలనీ జిల్లా వైద్య శాఖాధికారి డా. మాలిని ని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. పిహెచ్సి లో డాక్టర్లు, సిబ్బంది ప్రజలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ఆసుపత్రికి దగ్గరలో క్వార్టర్స్ నిర్మించాలని కోరారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందన్నారు. కానీ కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల్లోని కొన్ని గ్రామాల్లో గత ప్రభుత్వ సమయంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకెజీ అమలులో అర్హులను సక్రమంగా నమోదు చేయలేదన్నారు. ప్రతీ గ్రామంలోనూ గ్రామ సభలు నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి, వారికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకెజీ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. పి .ఎస్. కిషోర్, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి గ్రామ సభల నిర్వహణ

## కొల్లేరు ప్రజల స్థితిగతులు మెరుగునకు చర్యలు: కొల్లేరు ప్రాంతం ముంపు నివారణకు శాశ్వత చర్యలు

## ప్రతీ నియోగాజకవర్గంలోనూ పారిశ్రామిక పార్కులు: పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో 1600 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తింపు

## 'పేషంట్ ఫస్ట్' నినాదంతో ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు

ఏలూరు, ,జనవరి, 16: : ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భూములు అందించిన ప్రతీ నిర్వాసితునికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందేలా చూస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లా సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందేలా చూస్తామని, ఇందుకోసం , కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరంలలో గ్రామ సభలు ఏర్పాటుచేసి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించవలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించామన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి సొమ్ము అందించిన నిర్వాసితులను వారికి మంజూరు చేసిన కాలనీలలోనికి తరలించేలా చర్యలు తీసుకోవాలని, నిర్వాసితులు నివసించేందుకు వీలుగా ఆర్ అండ్ ఆర్ కాలనీలలో త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా అందించేలా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాను వ్యవసాయకంగానే కాక పారిశ్రామికంగా కూడా అభివృద్ధి పధంలో నిలిపేలా ప్రతీ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం అన్ని మండలాల్లో



అందుబాటులో ఉన్న 1600 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి ల్యాండ్ బ్యాంకు ను ఏర్పాటుచేశామని, పారిశ్రామికాభివృద్ధికి మొదటి అడుగు వేశామన్నారు. పరిశ్రమలను నెలకొల్పే పారిశ్రామికవేత్తలకు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన అంశాలపై అవగాహన కలిగించి, పెట్టుబడిదారులు జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేలా జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక టీం ను ఏర్పాటుచేసి, మార్చ్, 15వ తేదీలోగా విధివిధానాలు రూపొందిస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో జిల్లాలోని యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. ఏలూరు జిల్లాలోని కొల్లేరు ప్రాంతంలోని ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిం దన్నారు. 5వ కాంటూర్ లో అటవీ, జిరాయితీ భూముల సరిహద్దుల నిర్ధారణకు అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ అధికారుల సమన్వయంతో నిర్ధారించాలని, అందుకు సంబంధించి మ్యాప్ లను సిద్ధం చేయాలనీ ఆదేశించడం జరిగిందన్నారు. కొల్లేరులో 14 వేల ఎకరాల జిరాయితీ భూమిదారుల సమస్యలకు సంబంధించి సమగ్ర సమాచారంతో, కొల్లేరు సమస్యలపై బడ్జెట్ సమావేశాల సమయంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు, గౌ. ఉప ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు, భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో గుంతల రోడ్లను ఈనెలాఖరులోగా మరమ్మత్తులు చేయాలనీ, పెండింగ్ నిర్మాణ పనులను మార్చ్, 31 లోగా పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. ఏలూరులోని జిల్లా సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించే అంశంపై ప్రజాప్రతినిధులందరూ ఏకాభిప్రాయంపై ఉన్నారని, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కొరతలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేషంట్ ఫస్ట్ నినాదంతో , ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ -2047 ప్రణాళిక అమలులో జిల్లాను రాష్ట్రంలో మొదటి మూడు స్థానాలలో నిలిపే విధంగా కృషిచేస్తామన్నారు. ప్రస్తుత సీజన్లో ధాన్యం సేకరణను ఏలూరు జిల్లా నుండే ప్రారంభించామని, జిల్లాలో 3. 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, 758 కోట్ల రూపాయలను రైతులకు అందించామన్నారు. వీటిలో 96 శాతం మంది రైతులకు 24 గంటలల్లోగా సొమ్మును వారి ఖాతాలకు జమచేశామని, రైతులకు నిజమైన సంక్రాంతి కూటమి ప్రభుత్వంలోనే వచ్చిందని పలువురు రైతులు తెలిపారని ఎమ్మెల్యేలు తెలియజేశారన్నారు.

# మానవత్వం చాటుకున్న రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి

ఏలూరు, జనవరి, 16: రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధ సారధి జాతీయ రహదారి పై జరిగిన ప్రమాదంలో గాయపడిన మహిళను సమీపంలోని ఆసుపత్రికి పంపించి తన మానవత్వాన్నిచూపించారు. గురువారం ఏలూరు లో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం ముగించుకొని విజయవాడకు తిరిగి వెళ్తుండగా జాతీయ రహదారి పై కలపర్రు టోల్ ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడూరుపాడుకు చెందిన కె. శిరీష తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో జాతీయ రహదారి పై వెళుతున్న మంత్రి ప్రమాదాన్ని చూసి తన కాన్వాయిని ఆపి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. వెంటనే తన కాన్వాయి లోని మరో వాహనంలో ప్రమాదానికి గురిఅయిన శిరీషను సమీపంలోని పిన్నమనేని హాస్పటిల్ కు తీసుకొని వెళ్ళి వైద్యం చేయించమని తన సిబ్బందిని ఆదేశించారు. పిన్నమనేని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రమాదానికి గురి అయిన మహిళకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.ఈ ప్రమాదంలో శిరీష తల్లి కూడా స్వల్పంగా గాయపడ్డారు.ప్రమాదం పై మంత్రి స్పందించిన తీరుకు జాతీయ రహదారి పై ప్రయాణిస్తున్న పలువురు మెచ్చుకున్నారు.

# వైకుంఠ ద్వార దర్శనాలతో తిరుమలలో రద్దీ.. 6 రోజుల్లో 4 లక్షలకుపైగా భక్తులు..!



అమరావతి :వైకుంఠ ద్వార దర్శనాలతో తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. గత 6 రోజుల్లోనే ఏకంగా 4 లక్షలకు పైగా భక్తులు.. తిరుమల శ్రీవారి దర్శనాలు చేసుకున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఇక ఈ నెల 19వ తేదీ వరకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగనున్నాయి. మరోవైపు.. ఈ వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లను అధికారులు.. పటిష్ఠ బందోబస్తు మధ్య భక్తులకు జారీ చేస్తున్నారు.తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి. దీంతో వైకుంఠ ద్వారం నుంచి తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు నిత్యం భారీ సంఖ్యలో తరలిరావడంతో తిరుమల కొండ భక్తుల రద్దీతో కిటకిటలాడుతోంది. ఈనెల 10వ తేదీన ప్రారంభం అయిన వైకుంఠ ద్వార దర్శనాలు.. ఈనెల 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇక ఇటీవల వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కోసం.. తిరుమలలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, పదుల సంఖ్యలో భక్తులు గాయపడిన నేపథ్యంలో.. టోకెన్ల పంపిణీపై తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ అధికారులు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నారు.ఇక ఈనెల 13వ తేదీ నుంచి తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లను ఏరోజుకు ఆ రోజు పంపిణీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ టోకెన్ల కోసం భారీగా భక్తులు క్యూలైన్లలో వేచి ఉంటున్నారు. తిరుపతిలో ప్రస్తుతం వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. ఈనెల 18వ తేదీన వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన దర్శనాల టోకెన్లను టీటీడీ అధికారులు గురువారం జారీ చేస్తున్నారు. మరోవైపు.. ఈనెల 10వ తేదీన ప్రారంభం అయిన వైకుంఠ ద్వార దర్శనాల్లో భాగంగా 15వ తేదీ వరకు మొత్తం ఆరు రోజుల్లో 4.08 లక్షల మంది భక్తులు వైకుంఠ ద్వారం గుండా వెళ్లి.. శ్రీవారిని దర్శనం చేసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈనెల 19వ తేదీన వైకుంఠ ద్వార దర్శనాలు పూర్తయ్యే సరికి ఈ సంఖ్య భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.కాగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 10వ తేదీన శుక్రవారం వేకువజాము నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు ప్రారంభం అయ్యాయి. గురువారం అర్ధరాత్రి 12.05 గంటలకు శ్రీవారి ఆలయాన్ని తెరిచిన అర్చకులు.. శాస్త్రోక్తంగా ధనుర్మాస కైంకర్యాలను నిర్వహించారు. శుక్రవారం వేకువజామున 3.50 గంటల నుంచి ఉదయం 8.15 గంటల వరకు వీఐపీలకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించారు. ఆ తర్వాత సర్వదర్శనం భక్తులను శ్రీవారి దర్శనాలకు అనుమతించారు. స్లాట్లవారీగా అర్ధరాత్రి వరకు వైకుంఠద్వార దర్శనాలను కల్పించారు.ఇక వైకుంఠ ఏకాదశి అయినప్పటికీ తిరుమలలో మోస్తరుగానే భక్తుల రద్దీ కొనసాగింది. ఏకాదశి సందర్భంగా ఉదయం స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి స్వర్ణ రథంలో కొలువుదీరి.. మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. శనివారం రోజున ద్వాదశి సందర్భంగా పుష్కరిణిలో శ్రీవారికి చక్రస్నానం నిర్వహించారు.

# తిరుమలలో విషాదం.. గ్రిల్స్ నుంచి పడి బాలుడి మృతి

అమరావతి :తిరుమలలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రిల్స్ నుంచి పడి ఓ మూడేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. కడప పట్టణానికి చెందిన ఓ కుటుంబం తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చింది. వీరికి జనవరి 16వ తేదీన దర్శనం టోకెన్లు కేటాయించారు. దీంతో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పద్మనాభ నిలయంలో లాకర్ అద్దెకు తీసుకుంది ఆ కుటుంబం. అయితే బుధవారం సాయంత్రం అన్నతో కలిసి ఆడుకుంటున్న మూడేళ్ల సాత్విక్.. అనుకోకుండా రెండో అంతస్తు నుంచి కిందపడ్డాడు. గ్రిల్స్ నుంచి జారిపడినట్లు తెలిసింది. ఈ ఘటనలో బాలుడికి తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాత్విక్ చనిపోయాడు.తిరుమలలో విషాదం చోటుచేసుకుంది. వసతి సముదాయం రెండో అంతస్తు నుంచి కిందపడి మూడేళ్ల బాలుడు చనిపోయాడు. కడపకు చెందిన ఓ కుటుంబం శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చింది. తిరుపతిలోని కౌంటర్ల వద్ద శ్రీవారి దర్శనం కోసం టోకెన్లు పొందింది. జనవరి 16వ తేదీ శ్రీవారి దర్శనం టోకెన్ కేటాయించారు టీటీడీ సిబ్బంది. దీంతో ఆ కుటుంబం మొత్తం బుధవారం తిరుమల కొండపైకి చేరుకుంది. ఓ లాకర్ అద్దెకు తీసుకుంది. అయితే వసతి సముదాయం వద్ద అనుకోకుండా జరిగిన ప్రమాదంలో బిడ్డను కోల్పోయింది.వివరాల్లోకి వెళ్తే.. కడప పట్టణంలోని చిన్న చౌక్‌కు చెందిన శ్రీనివాసులు కుటుంబం తిరుమల శ్రీవారి దర్శనం కోసం తిరుపతికి వచ్చింది. జనవరి 13వ తేదీన శ్రీనివాసులు, భార్య కృష్ణవేణి, ఇద్దరు కొడుకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు. టీటీడీ అధికారులు వారికి జనవరి 16వ తేదీన దర్శనం టోకెన్లు కేటాయించారు. దీంతో శ్రీనివాసులు కుటుంబంతో కలిసి బుధవారం (జనవరి 15) తిరుమలకు చేరుకున్నారు. తిరుమల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పద్మనాభ నిలయంలో లాకర్ పొందారు. అయితే సాయంత్రం ఐదు గంటల సమయంలో శ్రీనివాసులు ఇద్దరు కొడుకులు పద్మనాభ నిలయంలోని రెండో అంతస్తులో ఆడుకుంటూ ఉన్నారు.ఈ క్రమంలోనే అన్నతో కలిసి ఆడుకుంటూ ఉన్న రెండో కుమారుడు మూడేళ్ల సాత్విక్ శ్రీనివాసరాజు అనుకోకుండా ప్రమాదవశాత్తూ రెండో అంతస్తు నుంచి జారి కిందపడ్డాడు. గ్రిల్స్ మధ్యలో నుంచి సాత్విక్ జారి కిందపడినట్లు తెలిసింది. దీంతో సాత్విక్ శ్రీనివాసరాజుకు తీవ్రగాయాలయ్యాయి. సాత్విక్ తల్లిదండ్రులు, అక్కడున్న సిబ్బంది వెంటనే అతణ్ని అశ్వినీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాత్విక్ కన్నుమూశాడు. దీంతో ఆ కుటుంబం గుండెలు పగిలేలా రోదిస్తోంది. శ్రీవారి దర్శనం కోసం వస్తే.. తనకు గర్భశోకం కలిగిందంటూ సాత్విక్ తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై తిరుమల పోలీసులు కేసు

# రుయా ఆస్పత్రిలో కిలేడీ.. డాక్టర్ వేషంలో పాడుపని, అడ్డంగా దొరికిపోయింది

అమరావతి: అది రద్దీగా ఉండే తిరుపతి రుయా ఆస్పత్రి. ఎమర్జెన్సీ, ఇతర రోగాలతో నిత్యం పేషంట్లతో బిజీ బిజీగా ఉంటుంది. ఇంతలోనే తెల్ల కోటు వేసుకున్న ఓ కిలేడీ.. డాక్టర్ వేషంలో పాడుపనికి దిగింది. ఆస్పత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ.. తన చేతివాటం ప్రదర్శించేది. దొరికినవారిని దొరికినట్లు దోచుకునేది. అయితే ఓ రోగి బంధువులకు ఆ కిలేడీ మీద అనుమానం వచ్చింది. ఏంటా అని గట్టిగా ఆరా తీయగా అసలు విషయం బయటికి వచ్చింది.తిరుపతి రుయా ఆస్పత్రిలో దొంగ డాక్టర్ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. డాక్టర్ వేషంలో ఆస్పత్రిలో తిరుగుతూ.. అందినకాడికి ఆ యువతి దోచుకునేది. ఆస్పత్రికి వచ్చే రోగులే ఆమెకు టార్గెట్. రోగులు, వారి సహాయకుల దగ్గర ఏం దొరికితే అది దొంగతనం చేసేది. ఇక తాజాగా ఓ మహిళ గాయపడి రుయా ఆస్పత్రికి చేరుకుంది. అయితే ఆ మహిళతో పరిచయం పెంచుకున్న ఈ దొంగ డాక్టర్.. ఆమెను స్కానింగ్ సెంటర్‌లోకి తీసుకెళ్లి.. నగలు తీయాలని చెప్పింది. అందులో భారీగా ఉన్న బంగారు గొలుసును గుట్టుచప్పుడు కాకుండా చోరీ చేసింది. చివరికి ఆ మహిళ భర్తకు అనుమానం వచ్చి నిలదీయగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ దొంగ డాక్టర్‌ను పట్టుకుని.. పోలీసులకు అప్పగించారు.రుయా ఆస్పత్రిలో అనస్తీషియా టెక్నీషియన్ అని చెప్పుకుంటూ తిరుగుతూ వైఎస్సార్ జిల్లా వల్లూరుకు చెందిన శ్రీవాణి అనే యువతి.. చోరీలు చేస్తుండగా.. రెడ్ హ్యాండెడ్‌గా




పట్టుబడింది. డాక్టర్ లాగా తెల్ల కోటు వేసుకుని వచ్చి.. రోగులను బురిడీ కొట్టిస్తున్నట్లు రుయా ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారు. రోజూ లాగే మంగళవారం కూడా ఆస్పత్రిలో తన చోరీలకు దిగిన శ్రీవాణికి.. అప్పుడే రేణిగుంట నుంచి గాయాలతో వైద్యం కోసం వచ్చిన వెస్లీ అనే మహిళ కలిసింది. మొదట వెస్లీని పరిచయం చేసుకున్న శ్రీవాణి.. ఆమె గాయాలను పరిశీలించేందుకు స్కానింగ్ తీయాలని చెప్పింది. అందుకోసం స్కానింగ్ సెంటర్‌కు తీసుకెళ్లి ఒంటిపై నగలు తీసేయాలని సూచించింది.ఈ క్రమంలోనే తన ఒంటిపై ఉన్న 2 బంగారు గొలుసులు, 2 బంగారు గాజులను తీసిన వెస్లీ.. శ్రీవాణికి ఇచ్చి బయట తన భర్త ఉన్నాడని.. అతడికి ఇవ్వాలని సూచించింది. అయితే ఇక్కడే చేతివాటం ప్రదర్శించిన శ్రీవాణి.. వెస్లీ ఇచ్చిన బంగారు ఆభరణాలల్లో నుంచి 5 సవర్ల బంగారు గొలుసును తీసుకుని.. తన బ్యాగులో వేసుకుంది. మిగిలిన ఆభరణాలను స్కానింగ్ సెంటర్ బయట వేచి ఉన్న వెస్లీ భర్తకు అప్పగించింది.అయితే ఆ బంగారు ఆభరణాలు చూసిన వెస్లీ భర్తకు అనుమానం వచ్చింది. మరో బంగారు గొలుసు ఉండాలని అతడు శ్రీవాణిని నిలదీశాడు. కానీ తనకేమీ తెలియదని.. ఆమె అక్కడి నుంచి మెల్లగా జారుకుంది. ఇక స్కానింగ్ సెంటర్ నుంచి బయటికి వచ్చిన వెస్లీ.. తన నగల్లో ఒక బంగారు గొలుసు కనిపించడం లేదని గుర్తించింది. వెంటనే రుయా ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లింది. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది ఆస్పత్రిలో గాలింపు చేపట్టారు. అక్కడే ఉన్న శ్రీవాణిని గుర్తించి ఆమె బ్యాగులో చెక్ చేయగా.. వెస్లీ బంగారు చైన్‌ను గుర్తించారు. దీంతో పోలీసులకు శ్రీవాణిని అప్పగించారు.

# గుంటూరు, విజయవాడ నుంచి కుంభ మేళాకు ప్రత్యేక రైళ్లు- టైమింగ్స్ ఇవే



అమరావతి : మహా కుంభ మేళా 2025 అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. రెండో రోజు పండగ వాతావరణం నెలకొంది. మకర సంక్రాంతిని పురస్కరించుకుని లక్షలాది మంది భక్తులు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద గంగా-యమున-సరస్వతి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరిస్తోన్నారు. తమ మొక్కులు చెల్లించుకుంటోన్నారు.

**వేల సంఖ్యలో రైళ్లు..**

పవిత్ర స్నానాలను ఆచరించడానికి ప్రయాగ్‌రాజ్ వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ రంగంలోకి దిగింది. వేల సంఖ్యలో అదనపు రైళ్లను అందుబాటులోకి తీసుకొస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల నుంచి ప్రత్యేక రైళ్లను నడిపిస్తోంది. 13,000లకు పైగా ప్రత్యేక రైళ్లు ఆయా నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు రాకపోకలు సాగించనున్నాయి.తాజాగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏపీ నుంచి ప్రయాగ్‌రాజ్ మీదుగా వివిధ నగరాలకు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. దీనికి సంబంధించిన తేదీలను వెల్లడించారు. గుంటూరు, విజయవాడ, కాకినాడ టౌన్, మచిలీపట్నం నుంచి ప్రయాగ్‌రాజ్ మీదుగా వేర్వేరు నగరాలకు ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి.

**గుంటూరు- ఆజంగఢ్..**

ఈ నెల 24వ తేదీన శుక్రవారం రాత్రి 11 గంటలకు గుంటూరు నుంచి బయలుదేరే నంబర్ 07701 ఎక్స్‌ప్రెస్ ఆదివారం సాయంత్రం 5:15 నిమిషాలకు ఉత్తరప్రదేశ్‌లోని ఆజంగఢ్‌కు చేరుకుంటుంది. 26వ తేదీన మంగళవారం సాయంత్రం 7:45 నిమిషాలకు ఆజంగఢ్ నుంచి బయలుదేరే నంబర్ 07702 ఎక్స్‌ప్రెస్ మంగళవారం ఉదయం 9 గంటలకు గుంటూరుకు చేరుకుంటుంది.

**గుంటూరు- గయ**

ఈ నెల 25వ తేదీన శనివారం మధ్యాహ్నం 2:20 నిమిషాలకు గుంటూరు నుంచి బయలుదేరే నంబర్ 07719 ఎక్స్‌ప్రెస్ సోమవారం ఉదయం 9 గంటలకు గయకు చేరుకుంటుంది. 27వ తేదీన సోమవారం మధ్యాహ్నం 2:15 నిమిషాలకు గయ నుంచి బయలుదేరే నంబర్ 07720 ఎక్స్‌ప్రెస్ గురువారం తెల్లవారుజామున 4 గంటలకు గుంటూరుకు చేరుకుంటుంది.

**మచిలీపట్నం- ఆజంగఢ్..**

ఫిబ్రవరి 5వ తేదీన బుధవారం రాత్రి 10 గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరే నంబర్ 07083 ఎక్స్‌ప్రెస్ శుక్రవారం సాయంత్రం 5:15 నిమిషాలకు ఆజంగఢ్‌కు చేరుకుంటుంది. అదే నెల 7వ తేదీన శుక్రవారం సాయంత్రం 7:45 నిమిషాలకు ఆజంగఢ్ నుంచి బయలుదేరే నంబర్ 07084 ఎక్స్‌ప్రెస్ ఆదివారం ఉదయం 9 గంటలకు మచిలీపట్నానికి చేరుకుంటుంది.

**కాకినాడ టౌన్- ఆజంగఢ్..**

ఫిబ్రవరి 20వ తేదీన గురువారం రాత్రి 8:10 నిమిషాలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరే నంబర్ 07085 ఎక్స్‌ప్రెస్ శనివారం సాయంత్రం 5:15 నిమిషాలకు ఆజంగఢ్‌కు చేరుకుంటుంది. 22వ తేదీన శనివారం ఆజంగఢ్ నుంచి బయలుదేరే నంబర్ 07086 ఎక్స్‌ప్రెస్ సోమవారం ఉదయం 7:30 గంటలకు విజయవాడకు చేరుకుంటుంది.

# బీజేపీ 'మెగా' అస్త్రం - చిరంజీవికి తాజా ఆఫర్, పవన్ సై..!

అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిగానే కొనసాగుతూ మూడు పార్టీలు తమ సొంత బలం పెంచుకునేందుకు వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఏపీపైన బీజేపీ కేంద్ర నాయకత్వం మెగా ఆపరేషన్ మొదలు పెట్టింది. ఇప్పటికే పవన్ నుంచి మోదీ నాయకత్వా నికి పూర్తి మద్దతు ఉంది. దీంతో, చిరంజీవి తమతో భవిష్యత్ రాజకీయంగా కలిసి వచ్చేందుకు భారీ స్కెచ్ అమలు చేస్తోంది. ఢిల్లీ కేంద్రంగా సాగిన తాజా మంత్రాంగంలో చిరంజీవికి భారీ ఆఫర్ వచ్చింది. పవన్ సైతం బీజేపీ ప్లాన్ కు సై అంటున్నట్లు తెలుస్తోంది. ఇక నెక్ట్స్ జరిగేదేంటి.

**ఏపీ పై మోదీ స్కెచ్**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీజేపీ నాయకత్వానికి ఏపీ పైన రాజకీయంగా ఆశలు పెరిగాయి. ఎంతో కాలంగా ఏపీలో ఎదగాలని చేస్తున్న ప్రయత్నాలు కలిసి రాలేదు. ఇక, ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ సమీకరణాల వేళ తాము ఎదిగేందుకు ఇదే సరైన సమయంగా బీజేపీ భావిస్తోంది. ఇందు కోసం మెగా మద్దతు కోసం అనేక రకాల ఫీట్స్ చేస్తోంది. పవన్ ను పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ప్రశంసించిన మోదీ..ఈ మధ్య కాలంలో చిరంజీవికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకార వేళ.. మెగా బ్రదర్స్ ఇద్దరితో కలిసి ప్రధాని అభివాదం చేసిన సమయంలోనే బీజేపీ భవిష్యత్ ప్రణాళికల పైన స్పష్టమైన సంకేతాలుగా భావించారు.



**చిరంజీవికి ప్రాధాన్యత**

జగన్ సీఎంగా ఉన్న సమయంలో నర్సాపురంలో అల్లూరి సీతారామ రాజు విగ్రహావిష్కరణ వేళ చిరంజీవికి ప్రాధాన్యత దక్కింది. అదే విధంగా అయోధ్య రామాలయ ప్రారంభానికి ప్రత్యేకంగా ఆహ్వానం అందింది. ఇక, తాజాగా ఢిల్లీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంట జరిగిన సంక్రాంతి వేడుక ల్లో చిరంజీవి హాజరయ్యారు. అక్కడ ప్రధాని - మెగా కాంబినేషన్ పైన ఏపీ భవిష్యత్ రాజకీయాల పైన చర్చ మొదలైంది. ఆర్ఆర్ఆర్ కు ఆస్కార్ అవార్డు తరువాత అమిత్ షా తో చిరంజీవి, రామ్ చరణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇక.. ఇప్పుడు చిరంజీవికి బీజేపీ నాయకత్వం నుంచి తాజా ఆఫర్ వచ్చినట్లు పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది. దీని పైన ఇప్పుడు చిరంజీవి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**బీజేపీ మెగా వ్యూహం**

రాజకీయంగా ఏపీతో పాటుగా జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని పవన్ భావిస్తున్నారు. ఇందు కోసం మోదీ నాయకత్వానికి మద్దతుగా నిలుస్తున్నారు. తిరుమల లడ్డూ వివాదం వేళ సనాతన హిందూ ధర్మం గురించి చర్చ ద్వారా పవన్ దేశ వ్యాప్తంగా వార్తల్లో నిలిచారు. ఇప్పుడు రాజకీయం గా ఎదిగే అవకాశం సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి వర్గంలోకి చిరంజీవి చేరను న్నారనే వార్తలు ఢిల్లీలో వైరల్ అవుతున్నాయి. గతంలోనూ చిరంజీవి కాంగ్రెస్ లో కేంద్ర మంత్రిగా పని చేసారు. చిరంజీవి కేంద్ర మంత్రిగా వచ్చిన ప్రతిపాదనకు అంగీకరిస్తే జనసేన నుంచి రాజ్యసభకు ఎంపిక చేయాలనేది పవన్ ప్లాన్ గా చెబుతున్నారు. దీంతో, మరో రెండు నెలల్లో ఏపీ కేంద్రంగా మెగా బ్రదర్స్ రాజకీయ భవిష్యత్ లో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

# Wildfires: A call for action

Los Angeles fires ravage city as President-elect Trump prepares for second term amid climate change controversyAs President-elect Donald Trump prepares to assume office for his second term, the United States faces devastation from the Los Angeles fires, which have claimed several lives and caused billions of dollars in damages. Trump has maintained that there is no such thing like climate change and has even withdrawn from Paris climate agreement. He has been fighting developing countries and even its own allies over climate change. The Los Angeles fires a direct consequence of climate change must come as an eye-opener to the president-elect. The city has become a focal point for devastating wildfires, which have grown in intensity and frequency over the past few decades. The wildfires of recent years, including the catastrophic ones



in 2023, serve as a stark reminder of the urgent need to address the underlying factors fueling these disasters and to build a more resilient future. Wildfires in Los Angeles and the broader Southern California region are driven by a confluence of factors: prolonged droughts, climate change, urban sprawl into fire-prone areas, and an accumulation of dry vegetation. The Los Angels fires have destroyed several homes, displaced thousands of residents and led to several fatalities. The economic toll have reached billions of dollars, while the ecological damage will take decades to repair.The increasing frequency and severity of wildfires are directly linked to climate change. Rising temperatures, prolonged droughts, and shifting weather patterns create ideal conditions for fires to ignite and spread rapidly. These fires underscore the necessity of global and local actions to mitigate climate change, including reducing greenhouse gas emissions and transitioning to renewable energy sources. One of the significant contributors to wildfire vulnerability is urban sprawl into wildland-urban interface areas.

Accumulated dry vegetation acts as fuel for wildfires. The Los Angeles fires are a wake-up call for governments across the world. Addressing the wildfire crisis requires a multi-faceted approach that includes tackling climate change, revising urban development policies, investing in emergency preparedness and fostering community engagement. Los Angeles, like many other regions around the world, must learn to adapt to a man-made reality where wildfires are a persistent threat. By applying the lessons learned from past disasters, the city can build a safer, more resilient future for its residents and ecosystems. But for that to happen the decisions must be taken at the highest level and the world leaders must bury the hatchet and come to an agreement that something concrete needs to be done to mitigate the climate disaster. It is a universal problem affecting all of us so a unified action alone can curb this menace. The Los Angeles fires might prompt Donald Trump to consider the importance of taking action for the greater good, rather than focusing solely on appeasing his supporters.

# The communication crossroads of 2025

With disinformation on the rise and the human connection often overshadowed by algorithms, the question looms: Are we fostering understanding, or fueling division?In 2025, the world is navigating a labyrinth of communication complexities. From geopolitical tensions to the pervasive influence of technology, communication strategies are at the centre of global stability—or instability.As the tools of interaction evolve, so too do the challenges, responsibilities, and opportunities they present. Are we prepared for what lies ahead, or are we hurtling toward a crisis of our own making? The challenges of communication in 2025 are markedly different from those a decade ago. Geopolitical dynamics have shifted, with nations leveraging digital platforms as both tools of diplomacy and instruments of disinformation. The lines between statecraft and cyber influence are blurred, creating a volatile ecosystem where words carry as much weight as weapons.The rise of artificial intelligence and algorithm-driven content has exacerbated these challenges. While these tools offer unprecedented efficiency, they also prioritize engagement metrics over truth. The result is an overabundance of sensationalist, clickbait content that often prioritises superficiality over substance. In this cacophony, nuanced perspectives and deeply researched narratives are drowned out, leaving the global audience vulnerable to manipulation and misinformation. The role of media as the "fourth estate" has never been more critical—or more scrutinized. In an era of hyper-connectivity, the media's ability to shape public perception and influence geopolitical outcomes is unparalleled. But with great power comes great responsibility. Shouldn't media foster positive and conscious impact?Shouldn't it hold itself accountable for the narratives it propagates? Unfortunately, the race for clicks and views often overshadows these ideals. The prevalence of sensationalist headlines, shallow analysis, and polarised reporting erodes trust in media institutions. This calls for a renewed focus on media literacy—not just for consumers but for creators as well. Journalists, editors, and content creators must be sensitised to the implications of their work, while audiences must be equipped to critically evaluate the information they consume. In dissecting modern communication challenges, one troubling trend emerges: superficial solutions to complex problems. Whether it's a rushed headline, an oversimplified tweet, or a reductive policy announcement, brevity often comes at the cost of depth.While the demand for digestible content is understandable, it risks trivialising critical issues and fostering a culture of intellectual complacency. To counter this, there is an urgent need for robust communication evaluation strategies. Independent evaluators should assess the quality, accuracy, and impact of information disseminated by platforms, news outlets, and governments. This would not only enhance accountability but also restore faith in the integrity of communication.The phenomenon of the "3Os"—overhyped, overstretched, and overimagined—poses a significant threat to effective communication in 2025.Overhyped narratives inflate minor issues into crises, overstretched resources dilute the quality of content, and overimagined solutions promise more than they can deliver. Together, these tendencies create a communication environment rife with mistrust and misunderstanding. In geopolitics, this can have disastrous consequences. Overhyped tensions can escalate conflicts, overstretched diplomacy can falter under scrutiny, and overimagined strategies can fail to address the realities on the ground. To mitigate these risks, communication must be grounded in authenticity, clarity, and purpose.Despite these challenges, there is hope. The rapid evolution of communi-



cation technologies offers opportunities for better synergy and collaboration. Tools like multilingual AI models, real-time translation software, and immersive virtual platforms can bridge cultural and linguistic divides, fostering a greater understanding of geopolitics. However, these tools must be wielded with care. Over-reliance on algorithms and automation can lead to a loss of human connection and empathy. The human element in communication—context, emotion, and nuance—remains irreplaceable. To ensure these tools are used effectively, their deployment must be guided by ethical frameworks and human oversight.When it comes to India, the nation stands as a dynamic force in efficient geopolitics and communication, blending tradition with innovation. With its rich heritage of diverse narratives and its growing role as a voice for the Global South, India's communication outreach is uniquely positioned to bridge cultural and ideological divides.The country's influence has expanded far beyond its borders, particularly through its active participation in multilateral forums like the G20, BRICS, and the United Nations. India's emphasis on South-South cooperation and its role as a leader in digital innovation makes it a fertile ground for reshaping global communication paradigms.By championing inclusive narratives and fostering dialogue on issues critical to the Global South—such as climate justice, sustainable development, equitable access to technology, and strengthening the education system—India leverages its communication landscape to promote solidarity and shared growth among developing nations. As a communication powerhouse, India's strategies offer a template for balancing tradition and innovation, providing hope for a more connected and empathetic world.Looking ahead, the most profound paradigm shift in communication lies in its potential to resolve, rather than exacerbate, conflicts. In a world marked by division, the ability to convey messages of reconciliation, empathy, and cooperation is invaluable.

Governments, media, and technology companies must prioritise communication strategies that unite rather than divide. For instance, collaborative storytelling initiatives could bring together voices from conflicting regions to share common experiences. Platforms could amplify narratives of peacebuilding and resilience, while governments could invest in cultural diplomacy to foster mutual understanding.The communication landscape of 2025 is a double-edged sword. While challenges like misinformation, and superficiality loom large, the potential for positive transformation is equally significant.To navigate this precarious moment, we must prioritize media literacy, accountability, and ethical use of technology. We must move away from shallow, divisive narratives and embrace depth, authenticity, and empathy. The question is not whether we have the tools to create meaningful change, it is whether we have the will to use them wisely. In an age of unprecedented connectivity, the power of communication lies not in the tools themselves but in how we choose to wield them. The future depends on our ability to communicate with clarity, conscience, and care.

# The Power of Positive Self-Talk

It comes handy when the pursuit of happiness is interrupted by challenges All of us have a deep desire to be in a state of happiness forever. But it's quite difficult to find someone who is truly blessed, to remain always happy. Isn't it? The fact is that for most of us, the happy times are often broken by periodic sorrow or disappointment. It has been observed that a prerequisite for happiness is success in all our endeavours. Therefore, all of us go to great lengths to ensure that we succeed in everything we do. But unfortunately here too, things don't go the way we want them to.Throughout our lives, we put in the maximum possible efforts to succeed to prevent failure, but ironically, despite all our desire for success, we undermine our efforts by thinking negatively. It might be hard to believe, but the reality is that we pave the way for our success or failure through our thoughts. Yes! After all, every human action begins with a thought, which is followed by reflection, a decision and then action. So, if our thoughts and actions are completely in harmony, we attain success. However, if our minds are full of doubts or fear about the task we are performing, it undermines our chances of success. So how does one train a thought to work in our favour? Is it possible? Yeah! It is. The only thing that we need to do is to make our thoughts as pure and positive as those of the Almighty Supreme who transforms this world from one of sorrow and misery to one of peace and happiness with just a seed of powerful thought. A simple way to begin this process of transformation is to use asseveration. An asseveration is a resolute statement that we make to ourselves.All of us use it intentionally or unintentionally throughout our day. When we wake up with a positive thought like "I feel great", that is a positive asseveration. On the other day if we drag ourselves out of bed in the morning and whimper: "Ohh I feel drowsy ", that is a negative asseveration. We must understand that both these statements help us to maintain the emotional state that we are in. Majority of the people across the world do not give much importance to self-talk, i.e. the things that we say to ourselves. It is indeed a very important part of our lives because it deeply affects our conscious and subconscious minds. Remember! We listen to everything we say to ourselves consciously or subconsciously. Because our asseveration works so well to create and maintain our state of mind, we can use it cleverly to change our state of mind to our best advantage.There is no doubt that it takes a lot of effort and time, but with persistence, asseverations can become a strong tool to make our outlook and life healthier and happier. We can either create or maintain a powerful state of mind with positive asseverations or use them to counter our negative self-talk. Let's say you are running for a half marathon. Despite all the preparations, you tend to lose rhythm and get into some snag.All of a sudden your confidence sags and you catch yourself thinking "I can't do this. I shouldn't have registered for a half marathon, My capacity is too low, I am too weak as compared to others.." All this negative thinking, if allowed to persist, will guarantee that you fail. You can make up some positive asseverations to counter this thinking. Like, you might think, "I feel confident, I can do this, Slow and Steady wins the Race."If you repeat this several times, you will soon start feeling better & achieve your desired goal. While using this self-motivation technique of asseveration, we become more conscious of our thoughts, feelings and behaviour, and start feeling better about ourselves. The only thing that we need to remember is "Never to give up", because however slow the results may seem to be coming, these techniques give us greater control of our thoughts, feelings and behaviour, putting us in charge of our lives.



# Women breaking the glass ceiling

Women are all set to break the barriers at the highest level as the Vatican and Canada brace up for the top post for a ladyTwo dramatic announcements were made last week that could significantly advance women's empowerment worldwide. The first was a historic decision from the Vatican, which saw Pope Francis appoint Sister Simona Brambilla as the prefect for the first time. This 59-year-old Consolata Missionary, previously the second-in-command of the order department, has created history. Her position corrects the gender imbalance to a certain extent. Sister Brambilta's appointment is seen as a progressive step forward. This position, long considered a male domain, is now open to women for the first time. She will oversee all religious orders within the Catholic Church, a significant step forward since no woman has held this prestigious position before. Thus, the contribution by women to the Church is at last acknowledged and an essential precedent for further empowerment of women. Incidentally, a significant Vatican summit brought Catholic leaders worldwide not long ago.It addressed the importance of enhancing women's leadership roles, among other issues—important representatives from over 100 countries, including Cardinals and Bishops. It also considered a proposal concerning women deacons. Again, Pope Francis granted the women in the Church the right to vote for the first time two years ago, in line with his commitment to advancing women within the Church in decision-making roles. It also promoted gender equality within the Church and women's participation at the highest levels. The Pope had also set up two Vatican Commissions on the potential ordination of women as deacons. The second dramatic announcement was the resignation of Canadian Prime Minister Justin Trudeau and, subsequently, the race to become Prime Minister. It has all the potential to elect a woman Prime Minister. After a decade in power marked by both successes and challenges, Trudeau's resignation had been dramatic. Ten years ago Trudeau began with great promise but ended amid mounting difficulties at home and abroad. He faced challenges such as inflation, housing issues, and immigration, which weakened the Liberal Party. After Trudeau's resignation, senior leaders in the Liberal Party, including Anita Anand, the current transport minister, were preparing to replace him. Anand, a senior party member, was born in rural Nova Scotia and moved to Ontario in 1985.She was first elected as the MP for Oakville in 2019 and has held various significant roles, including Minister of Public Services and Procurement, President of the Treasury Board, and Minister of National Defence. Anand missed the chance of making history as Canada's first female Prime Minister of colour and Indian descent. It would have potentially marked a significant shift in women's empowerment in Canadian politics.However, she withdrew from the race on Sunday to return to her academic career, disappointing her supporters. Deputy Prime Minister Chrystia Freeland and Innovation Minister François-Philippe Champagne are potential contenders to succeed Trudeau. Canada has a record 103 female MPs, including 22 elected in the 2021 federal election.Other frontrunners include former central banker Mark Carney, whose recent resignation prompted Trudeau's exit. Candidates must declare their intent and pay a $350,000 entry fee by January 23. So far, Finance Minister Dominic LeBlanc and Foreign Minister Mélanie Joly have withdrawn from the race to focus on their duties, with Anita also recently bowing out. The challenges Trudeau 's successor will face, including repairing strained international relations and managing domestic policy issues, underscore the urgent need for a leader with a clear vision and strong leadership skills. Indians are interested in Canada because of the large Indian diaspora.Recently, tensions between India and Canada have escalated after Prime Minister Trudeau accused India of involvement in the shooting of a Khalistani terrorist in Surrey in June 2023. In retaliation, India stopped issuing new visas to Canadians and asked Canada to reduce its diplomatic presence. In contrast to Trudeau, India hopes for a pro-India Prime Minister. If Canada elects a woman, it would correct the gender imbalance despite women holding essential portfolios like Defence and Finance. The election of a woman as the next Prime Minister could mark a significant milestone in Canadian politics, furthering the cause of women's empowerment and challenging traditional gender roles in leadership.Trudeau's successor will inherit a lot of problems. There are tensions between the US and India. One of the critical tasks will be to repair strains in foreign policy issues. There is also a lot of backlog in the immigration. On the domestic side, Canada's Liberal Party faced internal problems, which led to Trudeau's exit.The election results will be available on March 8. In the meantime, the election landscape is becoming more transparent, as leaders like Anita Anand have already withdrawn from the race. It is also interesting to note that Vice President Kamala Harris won in the 2020 polls. The US has yet to elect a woman president.












## గంభీర్‌కు బీసీసీఐ బిగ్ షాక్..కోచ్‌గా స్టార్ ఆటగాడు రంగంలోకి



టీమిండియా కోచ్ గౌతం గంభీర్‌కు షాక్ తగలబోతుందా అంటే అవుననే అంటున్నాయి క్రికెట్ వర్గాలు. గౌతం గంభీర్ ప్రస్తుతం టీమిండియా జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతకు ముందు గౌతం గంభీర్ పలు ఐపీఎల్ టీంలకు కోచ్‌గా పని చేశారు. టీ20 వరల్డ్ కప్ తర్వాత హెడ్ కోచ్ పదవి నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకోవడంతో , గౌతం గంభీర్ ఆ బాధ్యతలు చేపట్టారు. గంభీర్ ఏ ముహూర్తన టీమిండియాకు కోచ్‌గా మారాడో కానీ, భారత జట్టు చరిత్రలో ఎప్పుడూ చూడని పరాజయాలను చవి చూస్తోంది.ఎవరూ ఊహించని విధంగా శ్రీలంక చేతిలో టీమిండియా దారుణ ఓటమిని చవి చూసింది. ఫలితంగా 27 ఏళ్ల తర్వాత టీమిండియాపై శ్రీలంక సిరీస్ నెగ్గగలిగింది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను టీమిండియా 2-0 తేడాతో చేజార్చుకుంది. 36 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్ టీం భారత జట్టుపై మ్యాచ్ గెలవడమే కాకుండా, సిరీస్‌ను కూడా సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా టీమిండియా దారుణంగా ఓడిపోయింది.దీంతో గౌతం గంభీర్‌పై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.గౌతమ్ గంభీర్ జట్టు హెడ్ కోచ్‌గా మారిన తర్వాత, టీమిండియా చరిత్రలో పలు ఘోర పరాజయాలను చవిచూసింది. గౌతమ్ గంభీర్ తక్కువ వ్యవధిలోనే టీమ్ ఇండియాకు ఎన్నో అవమానకరమైన రికార్డులను అందించాడు. దీంతో అతన్ని హెడ్ కోచ్ పదవి నుంచి తొలగించాలనే డిమాండ్ తెర మీదకు వస్తోంది. గౌతమ్ గంభీర్ కోచ్‌గా ఉంటే ఇంకెన్ని దారుణ ఓటములు చూడాలో అని క్రికెట్ ఫ్యాన్స్ భయపడుతున్నారు. ఇదే సమయంలో బీసీసీఐ సైతం గౌతమ్ గంభీర్‌పై అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది.ఈక్రమంలోనే అతని అధికారాలు తగ్గించే యోచనలో బీసీసీఐ ఉందని సమాచారం. దీనిలో భాగంగానే జట్టుకు కొత్త బ్యాటింగ్ కోచ్‌ను తీసుకునే ప్రయత్నాలు చేస్తోన్నట్టు తెలుస్తోంది. బ్యాటింగ్ కోచ్‌తో పాటు,జట్టుకు సపోర్టింగ్ స్టాఫ్‌ను తీసుకోవడానికి బీసీసీఐ రెడీ అవుతోంది. ఇంగ్లాండ్ జట్టు మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్ టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలను చేపట్టడానికి రెడీగా ఉన్నారు. దీనికి సంబంధించిన ట్వీట్ సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకవేళ ఇదే జరిగితే హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్‌కు బిగ్ షాక్ తగిలినట్టే.మరి బ్యాటింగ్ కోచ్ విషయంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## చరిత్ర సృష్టించిన దేవదత్ పడిక్కల్.. విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ రికార్డ్ బద్దలు!



టీమిండియా యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ చరిత్ర సృష్టించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో 2000 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్లలో అత్యధిక యావరేజ్ కలిగిన బ్యాటర్‌గా దేవదత్ పడిక్కల్ నిలిచాడు. ఈ క్రమంలో అతను రుతురాజ్ గైక్వాడ్, మైఖెల్ బెవన్, విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్‌ల రికార్డ్‌లను అధిగమించాడు.ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా హర్యానాతో జరిగిన సెమీఫైనల్లో ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో దేవదత్ పడిక్కల్ 113 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 86 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఫీల్డింగ్‌లోనూ 3 కీలక క్యాచ్‌లు అందుకొని కర్ణాటక ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో కర్ణాటక 5 వికెట్ల తేడాతో గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది.ముందుగా బ్యాటింగ్ చేసిన హర్యానా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 237 పరుగులు చేసింది. అనంతరం కర్ణాటక 47.2 ఓవర్లలోనే 5 వికెట్లకు 238 పరుగులు చేసి గెలుపొందింది. పడిక్కల్‌తో పాటు రవిచంద్రన్ సమరన్(76) రాణించాడు. ఈ మ్యాచ్ ద్వారా పడిక్కల్ లిస్ట్-ఏ క్రికెట్‌లో 2000 పరుగులు పూర్తి చేసుకున్నాడు.ఈ సీజన్‌లో ఏడు ఇన్నింగ్స్‌ల్లో 50ం రన్స్ చేశాడు. 86,102, 114, 93 నాటౌట్, 70, 117, 71 పరుగులతో రాణించాడు. 2021-22 విజయ్ హజారే ట్రోఫీలోనూ పడిక్కల్ వరుసగా ఏడు సార్లు 50 ప్లస్ రన్స్ చేశాడు. లిస్ట్ క్రికెట్‌లో పడిక్కల్ యావరేజ్ 82.38గా ఉంది. దాంతో లిస్ట్ క్రికెట్‌లో అత్యధిక యావరేజ్ కలిగిన బ్యాటర్‌గా పడిక్కల్ నిలిచాడు.ఈ జాబితాలో పడిక్కల్ తర్వాత రుతురాజ్ గైక్వాడ్(58.16), మైకేల్ బేవన్(57.86), విరాట్ కోహ్లీ(57.05), ఏబీ డివిలియర్స్(53.47)లు కొనసాగుతున్నారు. విజయ్ హజారే ట్రోఫీలో పడిక్కల్ నిలకడగా రాణించడంతో అతన్ని ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

# అందరి కళ్లూ ఆ సినిమాపైనే..!

ఈసారి సంక్రాంతి స్పెషల్ గా 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్', 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి మూడు సినిమాలు రిలీజ్ అయ్యాయి. రెండేసి రోజుల గ్యాప్ లో ఒకదాని తర్వాత ఒకటి విడుదలయ్యాయి. ఏ సినిమా ఎంత కలెక్ట్ చేసింది? ఎలాంటి సక్సెస్ సాధించింది? పొంగల్ విన్నర్ ఏది? అనేది ఈ వీకెండ్ తో తేలిపోతోంది. ఇక సంక్రాంతి సినిమాలు మార్కెట్ లోకి వచ్చేయడంతో, తర్వాత థియేటర్లలోకి రాబోయే 'తండేల్' గురించి టాలీవుడ్ లో చర్చలు మొదలయ్యాయి.అప్ కమింగ్ సినిమాలలో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం "తండేల్" ఒక్కటే అని చెప్పాలి. అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న మూవీ ఇది. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. వాలెంటైన్స్ వీక్ లో ఫిబ్రవరి 7, 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాపై అభిమానుల్లోనే కాదు, ట్రేడ్ లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.ఇప్పటికే 'తండేల్' టీమ్ విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు ఆడియన్స్ నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్ విశేషంగా ఆకట్టుకోగా.. 'బుజ్జి తల్లి', 'నమో నమః శివాయ' పాటలు చార్ట్ బస్టర్ గా నిలిచాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఇదంతా సినిమా చుట్టూ బలమైన బజ్ ను క్రియేట్ చేసింది. బాక్సాఫీస్ వద్ద కచ్చితంగా మ్యాజిక్ చేస్తుందనే నమ్మకాన్ని కలిగించింది.గతంలో నాగచైతన్య, సాయి పల్లవి కలిసి నటించిన 'లవ్ స్టోరీ' మూవీ బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. 'అమరన్' లాంటి సక్సెస్ సాధించి సాయి పల్లవి మంచి ఫామ్‌లో ఉంది. గీతా ఆర్ట్స్ వంటి ప్రొడక్షన్ హౌస్ నుంచి వస్తున్న సినిమా అంటే తప్పకుండా ఏదో విషయం ఉండే ఉంటుదని సినీ అభిమానులు ఫిక్స్ అవుతుంటారు. ఈ అంశాలన్నీ ఇప్పుడు "తండేల్" మూవీపై అంచనాలు ఏర్పడేలా చేశాయి. మేకర్స్ త్వరలో రిలీజ్ చేయబోయే ట్రైలర్ తో అంచనాలు రెట్టింపు అయ్యే అవకాశం ఉంది.రాజు, బుజ్జి తల్లి అనే ఇద్దరి మధ్య జరిగే అద్భుతమైన గ్రామీణ ప్రేమకథగా "తండేల్" మూవీ తెరకెక్కుతోంది. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలోని డి. మచ్చిలేశం గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని రూపొందించారు. ఇందులో నాగ చైతన్య ఒక మత్స్యకారునిగా తొలిసారిగా డీగ్లామర్ లుక్ లో కనిపించనున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో బన్నీ వాసు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చారు.ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-రిలీజ్ బిజినెస్ భారీ రేట్లకు ఫైనలైజ్ చేయబడినట్లుగా ప్రచారం జరుగుతోంది. నెట్ ఫ్లిక్స్ సంస్థ డిజిటల్ రైట్స్ సొంతం చేసుకుంది. స్ట్రాంగ్ బజ్, హై ఎక్స్పెక్టేషన్స్ ఉన్నాయి కాబట్టి.. దానికి తగ్గట్టుగా గట్టిగా ప్రమోషన్స్ చేస్తే హ్యూజ్ ఓపెనింగ్స్ రావడం గ్యారంటీ. టాక్ ఎలా ఉన్నా ప్రేమికుల రోజు సందర్భంగా యూత్ అంతా థియేటర్లకు తరలి వస్తారు. విడుదలకు ఇంకా మూడు వారాల సమయం మాత్రమే వుంది. ఈ గ్యాప్ లో మేకర్స్ అగ్రెసివ్ గా ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉంది. పాన్ ఇండియా రిలీజ్ కనుక తమిళం, హిందీలోనూ ప్రచారం చేయాలి. చూద్దాం.. 'తండేల్' టీమ్ ఏం చేస్తుందో!



# వాళ్ల చెంప మీద కొట్టి నోర్లు మూయించిన లేడీ డాకు!



సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'డాకు మహారాజ్' సినిమాకు హిట్ టాక్ దక్కింది. మొదటి మూడు రోజుల్లోనే దాదాపుగా రూ.100 కోట్ల వసూళ్లు రాబట్టిన డాకు మహారాజ్ సినిమాలో ముగ్గురు ముద్దుగుమ్మలు నటించారు. బాలకృష్ణకు జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించగా, కీలక పాత్రల్లో ఊర్వశి రౌతేలా, శ్రద్ధా శ్రీనాథ్ లు నటించారు. శ్రద్ధా శ్రీనాథ్ కలెక్టర్ పాత్రలో నటించి మెప్పించింది. బాలకృష్ణకు చెల్లిగా శ్రద్ధా కనిపించింది. ఇక ఊర్వశి రౌతేలా పోలీస్ ఆఫీసర్‌గా కనిపించింది. ఊర్వశి మొదట ఐటెం సాంగ్ వరకే అని అంతా అనుకున్నారు. కానీ సినిమాలో ఆమె పాత్ర అత్యంత కీలకంగా ఉంది. ఒక యాక్షన్ సీన్‌లోనూ ఆకట్టుకుంది.బాలకృష్ణతో ఊర్వశి రౌతేలా చేసిన దబిడి దిబిడి సాంగ్‌కి మంచి స్పందన వచ్చింది. అయితే అందులోని కొన్ని డాన్స్ మూమెంట్స్‌పై విమర్శలు ఎదురు అవుతున్నాయి. ముఖ్యంగా ఊర్వశి వెనకాల నుంచి బాలకృష్ణ కొడుతున్నట్లుగా ఉన్న స్టెప్ విషయంలో కొందరు ఓ రేంజ్‌లో ట్రోల్స్ చేస్తున్నారు. ఇదెక్కడి దిక్కుమాలిన డాన్స్ అంటూ చాలా మంది అసహనం వ్యక్తం చేశారు. బాలీవుడ్‌కి చెందిన వారు కూడా బాలకృష్ణ, ఊర్వశిల డాన్స్‌పై విమర్శలు చేస్తూ సోషల్ మీడియా ద్వారా కామెంట్స్ చేసిన వారు ఉన్నారు. కొందరు యాంటీ బాలకృష్ణ ఫ్యాన్స్ దీన్ని రచ్చ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు.ఈ స్టెప్స్ విషయంలో ఊర్వశి రౌతేలా అసంతృప్తిగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే మరి కొందరు ఆమె కు ఇష్టం లేకుండా ఈ మూమెంట్స్ చేయించారు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి చాలా రకాలుగా ఈ విషయం గురించి ప్రచారం జరుగుతూ వచ్చింది. తాజాగా సినిమా విడుదల అయ్యి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దబిడి దిబిడి సాంగ్ ట్రోల్స్ పై హీరోయిన్ ఊర్వశి రౌతేలా మాట్లాడుతూ విమర్శలు చేస్తున్న వారి చెంప మీద కొట్టినట్లు సమాధానం ఇచ్చి వారి నోరు మూయించింది. బాలకృష్ణను విమర్శిస్తున్న వారికి గట్టి సమాధానం చెప్పడం ద్వారా ఊర్వశి అందరి దృష్టిని ఆకర్షించింది.ఊర్వశి రౌతేలా సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ... ఏ సినిమా చేసినా దాని గురించి రకరకాలుగా మాట్లాడుతూ ఉంటారు. విజయం సాధించిన సినిమా గురించి ఇంకాస్త ఎక్కువగానే చర్చలు జరుగుతూ ఉంటాయి. విమర్శలను నేను అర్థం చేసుకోగలను. ఎంత వరకు తీసుకోవాలో అంత వరకు మాత్రమే విమర్శలను తీసుకుంటాను. బాలకృష్ణ గారు నటనలో లెజెండ్. ఆయనతో సినిమాను చేయాలి అనేది నా కల. ఆ కల ఈ సినిమాతో నెరవేరింది. బాలకృష్ణ గారితో డాన్స్ చేయడం అనేది కేవలం నటన కాదు, నాకు ఆయనపై ఉన్న గౌరవం, ఆయనతో వర్క్ చేయాలని ఉన్న ఇష్టంతో చేసింది. దాన్ని విమర్శించిన వాళ్ల గురించి నేను పట్టించుకోను అంది.

# ఐదేళ్ల క్రితం నాటి ప్రకటనకి ఇప్పటికి మోక్షం!

ఇటీవలే బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ స్త్రీ-2 తో మరో భారీ విజయాన్ని ఖాతాలో వేసకున్న సంగతి తెలిసిందే. సినిమా బాక్సాఫీస్ వద్ద 800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి 2024 ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ విజయంతో శ్రద్ధా కపూర్ స్టార్ డమ్ అంతకంతకు రెట్టింపు అయింది. దీంతో ఆగిపోయిన సినిమాల్ని సైతం మేకర్స్ పట్టాలెక్కించే దిశగా అడుగులు వేస్తున్నారు. దీనిలో భాగంగా ఐదేళ్ల క్రితం ప్రకటించిన నాగిన్ ప్రాజెక్ట్ ను ఈ ఏడాది చిత్రీకరణకు రెడీ అవుతున్నారు.శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రల్లో విశాల్ ఫ్యూరియా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు 5 ఏళ్ల క్రితమే ప్రకటించారు. కానీ ఎందుకనో సినిమాని పట్టాలెక్కించలేదు. ప్రకటించిన తర్వాత ఇద్దరు వేర్వేరు సినిమాలు చేసారు తప్ప! నాగిన్ ప్రాజెక్ట్ ని మాత్రం పట్టాలెక్కించలేదు. తాజాగా ఈ సినిమా షూటింగ్ మొదలవుతుందని నిర్మాత నిఖిల్ ద్వివేది కూడా తెలిపారు. షూటింగ్ కోసం టీమ్ అంతా రెడీ అవుతున్నట్లు పేర్కొన్నారు. నాగిన్ అనేది ఓ ప్రేమ కథ. ప్రేమ, త్యాగాలకు సంబంధించిన ఓ గొప్ప కథ. మరికొద్ది రోజుల్లోనే సెట్స్ కు వెళ్తుంది%-% అని స్పష్టం చేసారు.మొత్తానికి ఐదేళ్ల తర్వాత నాగిన్‌కి మోక్షం కలగడం విశేషం. శ్రద్ధా కపూర్ స్టార్ డమ్ రెట్టింపు అవ్వడంతోనే దర్శక, నిర్మాతలు ఈ ఛాన్స్ తీసుకుంటున్నారు. లేదంటే? ఈ చిత్రాన్ని పట్టాలెక్కించే అవకాశం ఉండేదా? కాదా? అని కొందరు భావిస్తున్నారు. అలాగే ఈసినిమా కోసం శ్రద్ధా కపూర్ భారీగానే పారితోషికం తీసుకుంటుందిట. ఆమె స్టార్ డమ్ ఆధారంగా కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తుందిట.అయితే ఈ కథలో ఏమైనా మార్పులు చేసారా? లేక ఐదేళ్ల క్రితం రాసిన కథనే యధావిధిగా తీసేస్తున్నారా? అన్నది తెలియాలి. మరి స్త్రీ లో దెయ్యం పాత్రలో అలరించిన కపూర్ బ్యూటీ, నాగిన్ లో ఎలాంటి పాత్ర పోషిస్తుంది? అన్నది తెలియాలి. ప్రస్తుతం శ్రద్ధా కపూర్ ఏ కొత్త ప్రాజెక్ట్ లకు కూడా సైన్ చేయలేదు. నాగిన్ పూర్తి చేసిన తర్వాతే కొత్త ప్రాజెక్ట్ లు పట్టాలెక్కించే అవకాశం ఉంటుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM